## సిద్దిపేట కీర్తి పతాకంను కళాకారులు నిలబెట్టాలి!

-డిఎస్పీ. రాంనారాయణరెడ్డి



సంగీత విభావరి కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్పీ రాంనారాయణరెడ్డి, ప్రక్కనే పాటను ఆలపిస్తున్న చిన్నారులు (భావన, 6వ తరగతి విజయ్ హైస్కూల్, ఆర్మూర్)

సిద్దిపేట (కల్చరల్)మే, 22: సిద్దిపేట ప్రాంతానికి వివిధ కళల్లో ఇప్పటికే లభించిన కీర్తప్రతిష్టలను ఇనుమడింప చేసినందుకు వర్ధమాన కళాకారులు కృషి చేయాలని డిఎస్పీ. రాంనారాయణరెడ్డి హితవు పలికారు. ఆదివారం రాత్రి స్థానిక ప్రెస్ క్లబ్‌లో విపంచి మ్యూజికల్ అకాడమి, వాసవీక్లబ్ నిర్వహించిన ఔత్సాహిక గాయని గాయకుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు................................

ఆంధ్రభూమి

తేదీ: 23-5-2006

49/06

## యువగాంతుకల ఝరి - వాసవి, విపంచిల సంగీత విభావరి



సంగీత విభావరిలో గీతాలను ఆలపిస్తున్న గాయనీ గాయకులు (భావన, 6వ తరగతి విజయ్ హైస్కూల్, ఆర్మూర్)

సిద్దిపేట టౌన్, మే 23 (ప్రభాత వార్త): పాశ్చాత్య సంగీత వెల్లువలో కొట్టుకు పోతున్న కళాభిమానులను సంకీర్తనలు, జానపదాలు, లలితగీతాలు, దేశభక్తి పాటలతో యువ గళాలు అలరించాయి. వాసవి క్లబ్ విపంచి మ్యూజికల్ అకాడమి ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం రాత్రి ఔత్సాహిక కళాకారుల సంగీత విభావరి జరిగింది. సుమారు 35 మంది కళాకారులు పాల్గొన్న ఈ విభావరిలో యువ గొంతుకలు వెల్లువెత్తాయి...............................

వార్త

తేదీ: 23-5-2006

50/06




2006-07

## ఇంట్రామూరల్ క్రీడలు ప్రారంభం

ఆర్మూర్ జూలై 19 ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలో విజయ్ హైస్కూల్‌లో బుధవారం ఇంట్రామూరల్ క్రీడలను ఆ పాఠశాల ప్రమోటర్ అమృతలత ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడతాయని ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నారు. విజయ్ విద్యార్థులు గత సంవత్సరం పది మంది క్రీడాకారులను జాతీయస్థాయిలో పాల్గొన్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ టి. కవితాదివాకర్, ఇంచార్జీ సుజాత, పిఇటిలు ఎం.గంగామోహన్, ఎం. సుజాత, కె. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆంధ్రభూమి

తేదీ: 20-7-2006

54/06

### వాలీబాల్ జాతీయస్థాయి క్రీడాకారులకి అభినందన

ఆర్మూర్, మే 30: ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్లో చదువుతున్న హర్షిణి అనే విద్యార్థిని వాలీబాల్‌లో జాతీయస్థాయిలో ప్రతిభ కనబర్చినందుకు ఆ పాఠశాల ప్రమోటర్ అమృతలత మంగళవారం అభినందించారు. ఈ నెలలో బెంగుళూరులో జరిగిన అండర్-14 జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో ఎస్. హర్షిణి ఆంధ్రప్రదేశ్ జట్టుకు నాయకత్వం వహించి నాలుగవ స్థానం పొందిది. జిల్లాతో పాటు రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తున్న హర్షిణి జిల్లా క్రీడాకారులకు స్ఫూర్తిని ఇస్తోందని విజయ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ టి. కవిత దివాకర్ అన్నారు. ఆమెకు శిక్షణ ఇస్తున్న పిఇటిలు ఎం. గంగామోహన్, ఎం. సుజాత, బి. మల్లేష్ గౌడ్‌లను ప్రమోటర్, ప్రిన్సిపాల్‌లు అభినందించారు.

ఆంధ్రభూమి

తేదీ: 29-5-2006

51/06

### హైదరాబాద్ క్రీడలకు ఎంపికైన విజయ్ హైస్కూల్ విద్యార్థులు

ఆర్మూర్, జూలై 31 ఆర్మూర్ మండలం మామిడిపల్లి గ్రామంలోని విజయ్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగే క్రీడలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ టి. కవితాదివాకర్ సోమవారం తెలిపారు.

ఆంధ్రప్రభ

తేదీ: 9-7-2006

52/06

### క్రీడలు ప్రారంభం

ఆర్మూర్ రూరల్, జూలై 19 (న్యూస్ టుడే): ఆర్మూర్ మండలం మామిడిపల్లిలో బుధవారం ఇంట్రామూరల్ క్రీడలను విజయ్ విద్యాసంస్థల వ్యవస్థాపకురాలు అమృతలత ప్రారంభించారు. విద్యార్థులు ఇదివరకు జాతీయస్థాయిలో రాణించినట్లుగానే మరింత మంది విద్యార్థులు తమ ప్రతిభ చూపాలని ఆమె ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ కవిత తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈనాడు

తేదీ: 20-7-2006

53/06

### సి.ఎం కప్‌కు విజయ్ హైస్కూల్ విద్యార్థి

ఆర్మూర్ రూరల్, జూలై 31 (ప్రభాత వార్త): ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు సి.ఎం కప్‌కు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కవితాదివాకర్ తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ నిజామాబాద్‌లో జరిగిన వాలీబాల్ ఎంపికలో ఎస్. హర్షిణి, సాఫ్ట్ బాల్ ఎంపికలో ఎం.డి షాబాజ్, ఎస్.డి. అజారుద్దీన్, ఎస్. నరేశ్వర్, ఓ. ప్రతాప్, కె. విక్రమ్‌రెడ్డి, టి. నితిన్, అలాగే హాకీ ఎంపికలో విక్రమ్‌రెడ్డి, నర్సారెడ్డిలు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

వార్త

తేదీ: 1-8-2006

55/06

### అండర్-19 సీఎం కప్‌కు ఆర్మూర్ విద్యార్థులు

ఆర్మూర్ రూరల్, జూలై 31 (న్యూస్ టుడే): ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని విజయ్ హైస్కూల్ విద్యార్థులు సీఎం కప్ అండర్-19 పోటీలకు ఎంపికయ్యారు. నిజామాబాద్, ఆర్మూర్‌లో జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో జరిగిన ఎంపికలో వాలీబాల్‌లో ఎస్. హర్షిణి, సాఫ్ట్‌బాల్‌లో ఎం.డి షాబాజ్, ఎస్.డి అజారుద్దీన్, ఎస్. నరేశ్వర్, డి. ప్రతాప్, కె. విక్రమ్‌రెడ్డి, టి. నితిన్, హాకీలో కె. విక్రమ్‌రెడ్డి, కె. నర్సారెడ్డిలు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. కవిత తెలిపారు.

ఈనాడు

తేదీ: 1-8-2006

56/06